www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శనివారం
07-03-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 77
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 10

## రామాయంపేట మండలంలో అభివృద్ధి పనుల జోరు

- వెంకటాపూర్ (R)లో రూ. 30 లక్షలతో నూతన భవనాలకు శంకుస్థాపన
- లక్ష్మాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.. పేదల సొంతింటి కల సాకారం
- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లక్ష్యంగా అధికారుల పనితీరు ఉండాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వెల్లడి

4





# జిల్లా అభివృద్ధి సమిష్టిగా కృషి చేయాలి



- అధికారులంతా ప్రజలతో మమేకం కావాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలి
- 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి
- జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు : మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- మున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ లు ఏర్పాటుచేయాలి : ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి
- గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి

3

జిల్లా అభివృద్ధి సమిష్టి గా కృషి చేయాలి. అధికారులంతా ప్రజలతో మమేకం కావాలని జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసి నప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమంను తీసుకొచ్చారు దీన్ని అమలుచ్చేసే భాద్యత అధికారులదే అన్నారు. వేసవికాలంలో త్రాగునీరు సమస్యరాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమైన ప్రాంతా లలో బోర్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ తాగునీరు సరఫరాకు ప్రతిపదనలు పంపాలన్నారు.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్ )

- జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనులు ప్రారంభించాలి : మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



## ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

### పనులు త్వరగా పూర్తి చేయాలి

- అర్హులను గుర్తించి ప్రతిపాదలను సిద్ధం చేయాలి
- వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి
- అవసరమైన చోట బోర్లు వేయించాలి
- రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- ధరల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి
- ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలన.. ఎరువుల దుకాణం తనిఖీలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

2



హత్నూర ,మార్చి 06,(సిరి న్యూస్) హత్నూర మండలం మంగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో పూరి ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు.

## మహిళా సంఘాల బలోపేతానికి మహిళా సమైక్య భవనాలు

- మహిళలకు తక్కువ వడ్డీకి డ్వాక్రా రుణాలు
- ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి మహిళా సమైక్య భవనాలు దోహదం
- మహిళల అభ్యున్నతి కృషి చేస్తా
- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



5

## ప్లాస్టిక్ నియంత్రణ చేయాలి

- మొదటి రోజు పరిశుభ్రత కార్యక్రమం
- మున్సిపాలిటి పరిశుభ్రత అందరి బాధ్యత
- మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్



9







# ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలి

- పనులు త్వరగా పూర్తి చేయాలి
- అర్హులను గుర్తించి ప్రతిపాదలను సిద్ధం చేయాలి
- వేసవిలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి
- అవసరమైన చోట బోర్లు వేయించాలి
- రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి
- ధరల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలి
- ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలన.. ఎరువుల దుకాణం తనిఖీలో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**హత్నూర ,మార్చి 06,(సిరి న్యూస్)** హత్నూర మండలం మంగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో పూరి ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని అధికారులనుఆదేశించారు.గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య, నిర్మాణ దశలు, లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ వంటి అంశాలపై పై ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లకు ఫోటో కాప్చరింగ్ వెంటనే పంపాలని ఆదేశించారు. అలాగే స్లాబ్ పనులు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లకు ఏప్రిల్ 2026 వరకు నిర్వహించే సంక్షేమ మహోత్సవాల సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.లబ్ధిదారులు తమ స్వంత ఇళ్లలో నివసించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్మాణంలో వున్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని , ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు



. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో నీటి వనరులను పరిశీలించి అవసరమైన చోట్ల బోర్లు మరమ్మతులు చేయడం, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అనంతరం హత్నూర మండలం కసాల గ్రామంలోని డీసీఎంఎస్ ఎఫ్ఎస్సీ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల నిల్వలను పరిశీలించారు. విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లుబుక్స్, స్టాక్ బోర్డు వివరాలను తనిఖీ చేసి అధికారులను పలు విషయాలపై ప్రశ్నించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సరిపడా నిల్వలో ఉంచాలని, ధరల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని దుకాణ నిర్వాహకులకు సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా వ్యవసాయ శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి చలపతి రావు , సర్పంచ్ మన్నే రాధా రమేష్,అదనపు తహసీల్దార్, ఎంపీడీఓ ,పంచాయితీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులుపాల్గొన్నారు.








# జిల్లా అభివృద్ధి సమిష్టిగా కృషి చేయాలి

- **జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మెదక్ ప్రతినిధి, మార్చి06(సిరి న్యూస్ )** జిల్లా అభివృద్ధి సమిష్టి గా కృషి చేయాలి.అధికారులంతా ప్రజలతో మమేకం కావాలని జిల్లా ఇంచార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. శుక్రవారం మెదక్ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై ఉమ్మడి మెదక్ జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి మెదక్ జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసి నప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమంను తీసుకొచ్చారు దీన్ని అమలుచ్చేసే భాద్యత అధికారులదే అన్నారు. వేసవికాలంలో త్రాగునీరు సమస్యరాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని అవసరమైన ప్రాంతాలలో బోర్ల రిపేర్లు, ప్రత్యామ్నాయ తాగునీరు సరఫరాకు ప్రతిపదనలు పంపాలన్నారు. అసెంబ్లీలో చర్చించి త్రాగునీరు సమస్య రాకుండా కావలసిన తాత్కాలిక పనుల కోసం అనుమతులు తీసుకుంటాను అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా 10 థీమ్స్ లలో రూపొందించిన కార్యక్రమాలను ఆయా శాఖల ద్వారా పకడ్బందీగా నిర్వహించాలని వాటితో పాటు 99 రోజుల ప్రణాళికను అన్ని శాఖలచే నిర్వహించాలని సూచించారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫెడ్ వారు నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీనీ ప్రారంభించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెల్లి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానన్నారు.రెసిడెంటిల్ స్కూల్లలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూడాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకునేలా వారిని మానిటర్ చెయ్యాలన్నారు. గుమ్మడిదలలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సోలార్ విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించే సూర్య ఘర్ యోజన పథకం పై రివ్యూ చెయ్యాలన్నారు. ఏటిసిలు త్వరగా నిర్మాణం అయ్యేలా టిజీఐఐసి చర్యలు తీసుకోవలని సూచించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 6 గ్యారంటీలు ప్రజలకు పూర్తిగా అందేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించాలని అన్నారు. మన దేశ అవసరాలకు మించి వరి పంట దేశంలో పండుతుందని రైతులు లబ్ధి పొందేలా 30 శాతం పంట మార్పిడి చేయించాలన్నారు. అధిక ఆదాయాన్ని సమకూర్చే ఆయిల్ ఫామ్ తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. విద్యా, వైద్యం చాలా ముఖ్యమని పేద ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్య సేవల0దించాలన్నారు. రేషన్ కార్డ్స్, డిజిటల్ హెల్త్ కార్డ్స్ అర్హత ఉన్న పేదలందరికీ అందేలా చూడాలన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దుబ్బాకలో ఆర్డీఓ కార్యాలయం ఏర్పాటు చెయ్యాలని, కొత్త మండలాల ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా లక్షా 25 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. రవాణా శాఖ డ్రైవింగ్ లైషన్స్ ఇచ్చేటప్పుడు రోడ్డు భద్రత నియమాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వివిధ నిర్మాణాలు, రహదారులు, పరిశ్రమలలో కాలుష్యాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నుండి డీజిల్ ను తీసేందుకు ముందుకు వచ్చిన స్వచ్ఛంద సంస్థకు సిద్దిపేట పట్టణంలో అర ఎకరం స్థలం కేటాయించాలని, నార్మట్టలో నిర్మించిన ఆయిల్ ఫెడ్ సూచించారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంపై గ్రామ స్థాయిలో ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,మహిళలకు హెల్త్ ప్రొఫైల్ చెక్ చేయాలని,వైద్య పోస్టులు భర్తీ చేయాలని, డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయాలన్నారు. ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూమున్సిపాలిటీలో డంపింగ్ యార్డ్ లు ఏర్పాటుచేయాలన్నారు. వాహనాలు అధికంగా నడిచే ప్రాంతాల్లో అండర్ పాస్ నిర్మించాలని, అపోజిట్ లో వాహనాలు వెళ్లకుండా కట్టుదిట్టంగా చర్యలు తీసుకువాలని, ఆయిల్ ఫామ్అధికంగా సాగు చేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఓపీ ఫీజులు వసూలు చేయకుండా చూడాలన్నారు. నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలన్నారు. పాల ఉత్పత్తులు పెంచాలన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు డిప్యూటేషన్లు ఇవ్వొదన్నారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూvజిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పనులు ప్రారంభించాలన్నారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. టిజిఐఐసీ చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ బసవేశ్వర ప్రాజెక్ట్ పనులు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలన్నారు . భూములు కోల్పోయిన వారిని ఆదుకోవాలని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఆయిల్ ఫామ్ పంటలను అభివృద్ధి చేయాలన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామన్నారు. జిల్లాలోని 2 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ.. అధికారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిశీలించేందుకు ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమాన్ని ప్రణాళిక బద్దంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సంగారెడ్డి కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ.. "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేస్తామన్నారు. ముందుగా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన మంత్రికి మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, సిద్దిపేట జిల్లా కలెక్టర్, హైమావతి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు అదనపు కలెక్టర్లు నగేష్ ,మాధురి ,అబ్దుల్ హమీద్ ,మెదక్ మున్సిపల్ చైర్మన్ కాగుల రాధికభూపతి రాజ్ , వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్లూ,జిల్లా అధికారులు పాల్గొన్నారు.







# రామాయంపేట మండలంలో అభివృద్ధి పనుల జోరు

- వెంకటాపూర్ (R)లో రూ. 30 లక్షలతో నూతన భవనాలకు శంకుస్థాపన
- లక్ష్మాపూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.. పేదల సొంతింటి కల సాకారం
- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లక్ష్యంగా అధికారుల పనితీరు ఉండాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వెల్లడి



**రామాయంపేట, మార్చి 6 (సిరి న్యూస్ )**
రామాయంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సుడిగాలి పర్యటన చేశారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, సంక్షేమ పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు వెంకటాపూర్ (R)లో పలు భవనాలకు శంకుస్థాపన..మండలంలోని వెంకటాపూర్ (R) గ్రామంలో సుమారు 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా నూతన గ్రామ పంచాయతీ భవనం, మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, ప్రతి పైసా ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు.

## లక్ష్మాపూర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం:

లక్ష్మాపూర్ గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే రోహిత్ రావ్ ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన గృహప్రవేశం ఘనంగా జరిగింది. లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాణంలో ఉన్న మిగతా ఇళ్లను కూడా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై ఎమ్మెల్యే మాట్లాడారు. పది అంశాల ప్రాతిపదికన రూపొందించిన ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా, ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకోవాలి. ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రజలకు పూర్తిగా అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని గుర్తు చేశారు. రామాయంపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు అని కొనియాడారు.. తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ లన్నింటిని దశల వారిగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు గుప్తా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో మైనంపల్లి కుటుంబం ముందు పర్సనల్ ఉంటుందని కొనియాడారు. ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకారంతో రామాయంపేట మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. వెంకటాపురం గ్రామ సర్పంచ్ వెంకూ గారి ఉమా మాధవరెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే రోహిత్ రావు వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తాము పిలవగానే తమ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు గ్రామ మాజీ సర్పంచ్ బండారి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున పెండింగ్లో ఉన్న పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతాయని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో తోనిగండ్ల గ్రామ సర్పంచ్ నాగులు, రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్ రంజిత్, మాజీ కౌన్సిలర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంభంపాటి విప్లవ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, చింతల స్వామి, వై రమేష్ రెడ్డి, వెంకు గారి సంజీవరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ అనురాధ నరేష్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు స్వామి,రేవతి, నాగరాణి, ఎల్లం, ఏసు స్వామి, బండారి కిషన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే రోహిత్ రావు ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ గ్రామ సర్పంచ్ గొల్లపల్లి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, ప్రజలు ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన ఒక వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.










# జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన రామాయంపేట మున్సిపల్ నూతన పాలకవర్గం సభ్యులు

రామాయంపేట, మార్చి 6 సిరి న్యూస్ : శుక్రవారం నాడు జిల్లా కేంద్రానికి వచ్చిన ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ని రామాయంపేట మున్సిపాలిటీ నూతన పాలక వర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు క్యాంప్ కార్యాలయంలో ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామిని రామాయంపేట కాంగ్రెస్ పార్టీ కి చెందిన చైర్మన్, కౌన్సిలర్ లు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు, వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత, మరియు గూగులోత్ రవి, బైరం స్వప్న, , గజవాడ నాగరాజ్, దేవుని రంజిత్, డాకి శ్యామల, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు యూత్ కాంగ్రెస్ సభ్యులు చిలక విరాట్, సాయి తేజ, నాగేందర్, సంపత్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.



## మహిళా సంఘాల బలోపేతానికి
# మహిళా సమైక్య భవనాలు

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం 06 (సిరి న్యూస్)** మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి గ్రామంలో మహిళా సమైక్య భవనాలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యేవాకిటి సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని సంగాయిపేట పైతర యనగండ్ల గ్రామాలలో పర్యటించి మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి కొరకు మహిళలకు తక్కువ వడ్డీకి డ్వాక్రా రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. డ్వాక్రా మహిళలు ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి గ్రామంలో 10 లక్షల రూపాయలతో మహిళా సమైక్య భవనాల నిర్మాణం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి, సర్పంచులు పుర్రె కాంతమ్మ ఊశయ్య, కోరబోయిన లక్ష్మి పెంటయ్య, ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, ఎంపీడీవో రఫిక్ ఉన్నీసా, బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, మండలయువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి,ముత్యం గారి సంతోష్ కుమార్, వెంకట్రాంరెడ్డి, అరిగే రమేష్ కుమార్, భాను ప్రకాష్ రెడ్డి,సురేష్ గౌడ్, ధనరాజ్, వివిధ గ్రామాల నాయకులు మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# పండుటాకులకు పునరావాసం
## వయో వృద్ధుల సంక్షేమానికే డే కేర్ సెంటర్

- మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు
- ఎంపీ మాధవనేని రఘునందన్ రావు



**మెదక్ మార్చి06(సిరిన్యూస్)** వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం డే కేర్ కేంద్రాన్ని మెదక్ మైనంపల్లి రోహిత్ రావు,మెదక్ ఎంపీ రఘునందనరావుల చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ వయోవృద్ధులకు తను సొంత నిధులతో బ్యాటరీ వెహికల్ ను అందిస్తామన్నారు. ఈ డే కేర్ సెంటర్ ద్వారా మెదక్ జిల్లాలోని వయో వృద్ధులు వారి యొక్క కాలక్షేపం కొరకు అడుకునే ఆట సామగ్రి, మరియు వార్తా పత్రికలు, పుస్తకాలు, అలాగే వారికి సరదాగా వంట చేసుకుని తినడానికి వంట సామగ్రి కూడా అందుబాటులో ఉంటుందని, వయోవృద్ధులు వారి శేష జీవితంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటన్నిటిని వదిలి ఈ డే కేర్ సెంటర్ లో అందరు వయోవృద్ధులతో సంతోషంగా ఉండవచ్చని వారు తెలియజేశారు. ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ.. వయో వృద్ధుల సంక్షేమానికే అధికారులందరూ పని చేయాలన్నారు.ఈ డే కేర్ కేంద్రాన్ని సేవాసంఘం స్వచ్ఛంద సంస వారిచే మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమలో మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ కానుగు రాధికా భూపతిరాజ్ ,వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ,స్వచ్ఛంద సేవా సంస్థ నుండి సతీష్ , శ్రీధర్ డిసబుల్ సెక్షన్ అధికారి జింక రవీందర్,కౌన్సిలర్లు, బీజేపీ శ్రేణులు, మెదక్ జిల్లాలోని వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి తరలించే వ్యక్తులు ఇద్దరి అరెస్ట్

▪ రూపాయలు 13.30 లక్షలు స్వాధీనం



**పటాన్ చెరు, మార్చి 6, (సిరి న్యూస్):** ఒడిస్సా నుండి అక్రమంగా డి సీ ఎం లో తర లిస్తున్న ఆరు కిలోల ఎండు గంజాయి ను పట్టుకుని ముగ్గురు వ్యక్తుల ను అరెస్టు చేసిన ట్లు పటాన్ చెరు పోలీసు సి ఐ వినాయక్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు ముగ్గురు వ్యక్తు లు కలిసి అనిల్ బాబ్రు వాన్ కలె యొక్క డీసీ ఎంలో ఎండు గంజాయిని ఓడిస్సా నుండి ముంబాయి కు రవాణా చేస్తూ ముత్తంగి గ్రామ శివారులోని ఎగ్జిట్ నంబర్-3 దాటిన తరువాత NH-65 రోడ్ నుండి ముంబాయ్ సాయంత్రం ఆరున్నర గంటల నుండి ఏడు తన్నర గంటల మధ్యలో వస్తున్నారనే ముందస్తు మాచారము మేరకు ఎస్ ఐ ఆసిఫ్ తన సిబ్బందితో ముత్తంగి గ్రామ శివారులోని ఎన్ ఎచ్-65 రోడ్ ట్రాఫిక్ ఔట్ పోస్ట్ దగ్గర మాటువేసి, ఆ డీ సీ ఎం (MH 10 CR 4079) రాగానే పట్టుకొని విచారించగా వారి పేర్లు విశాల్ రమేష్, పవర్ (24) అనిల్ బాబ్రువాన్ కలే (37) మా మార్ నారాయణ భాయ్ (27) మహారాష్ట్ర అను వ్యక్తు ల ను పట్టుకుని విచారించినట్లు తెలిపారు. వీరం తా మహారాష్ట్ర కు చెందిన వారన్నారు. వీరు గత 2021 సం!! ల నుండి ఎండు గంజా యిని ఒడిస్సాకు చెందిన అశోక్ నా అనే వ్యక్తి వద్ద ఎండు గంజాయిని తక్కువ ధరకు కొను క్కొని మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్మి అధిక డబ్బులు సంపాదించ వచ్చనే ఉద్దేశ ముతో అమ్ముతున్నారు అని సి ఐ చెప్పారు. ఏ-2 నిందితుడు డీ సీ ఎం డ్రైవర్ సీటు ప్రక్కన ఉంచుకొని ఇక్కడ నుండి ట్రాన్స్ పోర్ట్ నుండి తీసుక పోవుచుండగా, వారి నుండి 6 కిలోల గంజాయిని రవాణాకు ఉపయోగించిన డీ సీ ఎం ను, మూడు సెల్ ఫోన్లను స్వాధీన పరు చుకొని ఎస్ ఐ అభిమాన్ సింగ్ ఫిర్యాదు మేరకు సీ ఐ వినాయక్ రెడ్డి కేసు నమోదు చేసి, తదుపరి విచారణ కోసం కేసు ఇవ్వగా ఎస్ ఐ అభిమాన సింగ్ ఈ వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. వీరి వద్ద నుండి మొత్తం 13 లక్షల ముప్పై వేల రూపాయలు పట్టుకుని కోర్టు లో డిపాజిట్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నిందితుల పై పెద్ద అంబర్ పేట పోలీస్ స్టేషన్, ఇచ్ఛాపురం పోలీస్ స్టేషన్, ఆంధ్ర ప్రదేశ్ గంజాయి కేసులు ఉన్నట్లు సీ ఐ వినాయక్ రెడ్డి తెలిపారు.

# మహిళలే సమాజ అభివృద్ధికి శక్తి



- ఓల్డ్ ఎం.ఐ.జి కాలనీలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**రామచంద్రపురం(సిరి న్యూస్ 06):** మహిళలే సమాజ అభివృద్ధికి శక్తి అని భారతీ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ. జి కాలనీలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నా రు. మహిళలు విద్య, ఉపాధి, సామాజిక రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభ ను చాటుకోవాలని సూచించారు. మహిళలు అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాం క్షించారు. బీఆర్ఎస్ నాయకులు రాణి యాదవ్, విజయ, స్వర్ణ జ్యోతి, లత, విజయ లక్ష్మి, అరుణ జ్యోతి, సునీత, రాధ, గాయత్రి, తార, చైతన్య తదితరులు పాల్గొన్నారు. కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

# పోరాడి సాధించుకుందాం

- పని ప్రదేశంలో నీళ్లు నీడ కరువు
- కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సిపిఎం కార్యదర్శి ప్రవీణ్ కుమార్

**సదాశివపేట. మార్చి6. (సిరి న్యూస్)** ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర కు వ్యతిరేకంగా పోరాడుదా మని ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందా మని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తంగడపల్లి మద్దికుంట గ్రామాల్లో ఉపాధి కూలీల సమస్యలు తెలుసు కుని వారి గురించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజు పని కల్పించా లని, ప్రతి రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కనీసం కూలి రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పని ప్రదేశానికి పోవడానికి రవాణా కోసం ఖర్చు గడ్డపార సాన పెట్టుకోవడానికి ఖర్చు కూలీల పెట్టుకోవాల్సిన అవసరం వస్తుందన్నారు. వచ్చిన కూలి ఖర్చు అయిపోతే కూలీలకు ఏ విధంగా ఆదాయం పెరుగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పా లన్నారు. ఉపాధి కూలీ పని చేస్తున్న ప్రతికూ లికి గడ్డపార పారా ఇతర సౌకర్యాలు తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ పని చేయబట్టి రెండు నెలలు అవుతుంది, ఇంతవరకు కూలి డబ్బులు రాలే దన్నారు. ప్రతి వారం కూలీ డబ్బులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని వెంటనే విరమించుకోవాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చి పేదల పాలిట శాపంగా తయారు చేసిందన్నారు. నిధులు భారీగా తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం కూలీలు అందరూ కలిసి పోరాటానికి సిద్ధపడాలని అయినా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ , ఉపాధి కూలీలు మధు సురేష్ బందయ్య చిన్న గొల్ల మల్లమ్మ మానెమ్మ, షాను మల్లమ్మ మేరీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఆర్థిక భరోసా

▪ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి



**శివంపేట్ మార్చ్ 6 ( సిరి న్యూస్ )** గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ప్రముఖ సంఘసేవకులు, కొంతాన్‌పల్లి గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో రూ.5,000 ఆర్థిక సహాయం అందజేస్తానని చెప్పడం జరిగింది నేడు గ్రామంలో ఉప్పరి మహేష్ - రజిత దంపతులకు పుట్టిన ఆడ బిడ్డ పుట్టిన సందర్భంగా రూ.5,000లను సర్పంచ్ స్వంత నిధుల నుండి అందజేశారు. ఆడపిల్లల భవిష్యత్తు భద్రత, విద్యాభివృద్ధి మరియు సమాన హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో పుట్టిన ప్రతి ఆడపిల్లకు ఈ సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్, వార్డ్ సభ్యులు ఉప్పరి సంతోష్ కుమార్, సార శంకర లాల్, మరియు లక్ష్మారెడ్డి, రవీందర్ రెడ్డి, నరేష్, గ్రామ పెద్దలు నాయకులు చింతల వెంకటరామిరెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మెడ్వాన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా వస్తువుల పంపిణీ



**పటాన్ చెరు, మార్చి 6, (సిరి న్యూస్):** మండల పరిధిలోని బచ్చుగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాల లో శుక్రవారం నాడు మెడ్వాన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు ఆట,వస్తువులు పంపిణీ చేశారు. సి ఎస్ ఆర్ పథకం కింద వీటిని అందించారు. మెడ్వాన్ సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల లు కూడా ఉండా లనే ఉద్దేశ్యం తో ఇలాంటి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తున్న మెడ్వాన్ సంస్థ విద్యార్థులకు అవసరమయ్యే బ్యాగు, స్టేషనరీ, షూస్, స్పోర్ట్స్ డ్రెస్ మొదలగునవి అందించటం జరిగింది. పాఠశాల హెడ్ మాస్టర్ జ్యోతి ఈ విషయం లో సంస్థ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నూతన కౌన్సిలర్ సరిత భుజంగ రెడ్డి, హెడ్ మాస్టర్ శ్రీమతి దండు జ్యోతి, ఉపాధ్యాయురాలు వసుంధర, సంధ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు గూడ గ్రామ కౌన్సిలర్ ఎల్ సరితా భుజంగ రెడ్డి, గ్రామస్తులు పాల్గొని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రి ప్రైమరీలను సమర్థవంతంగా నిర్వహించాలి

▪ డీఈవో వెంకటేశ్వర్లు



**పటాన్ చెరు, మార్చి 6, (సిరి న్యూస్):** జిల్లాలో ప్రి ప్రైమరీల ను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా విద్యాధికారి వై వెంకటేశ్వర్లు అన్నారు. రుద్రారం ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రి ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ల శిక్షణా కేంద్రంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రే ప్రైమరీ కేంద్రాలలో అమలు చేసి విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. విద్యార్థుల సృజనాత్మక, శారీరక అభివృద్ధి, భాషా భావ ప్రసార, సామాజిక భావోద్వేగ వికాసం, సృజనాత్మక, కళా సౌందర్య రంగాలలో తీర్చిదిద్దాలని అన్నారు. ప్రి ప్రైమరీ కేంద్రాలు ప్రాథమిక విద్యకు గట్టి పునాది వేసి, 1 వ తరగతిలోకి ఆనందంగా పంపాలన్నారు. ఆట, మాట, పాట, కథలతో పిల్లలను సంసిద్ధులు గా తయారు చేయాలన్నారు. ఎన్నో సామర్థ్యాలు కలిగి ఉన్న చిన్నారులకు నేర్చుకునే శక్తిని కల్పించాలని అన్నారు. పిల్లల శారీరక కదలికల నియంత్రణ, అనుకరించడం, అనుసరించడం, కొత్త విషయాలపై ఆసక్తి, సమాజాన్ని అర్థం చేసుకోవడం, ఆటల ద్వారా అభ్యసనం, అంతర్గత ఉత్సాహం లాంటి విషయాల పట్ల అవగాహన కల్గించాలని సూచించారు. జిల్లాలో పని చేస్తున్న ఇన్స్ట్రక్టర్ లు చిత్త శుద్ధి తో విద్యార్థుల నమోదు పెంచి, వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి, పై తరగతి కి సంసిద్ధుల ను చేసే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్, అకడమిక్ మానిటరింగ్ అధికారి బాలయ్య, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి (సీ ఏం ఓ) వెంకటేశం, జిల్లా రిసోర్స్ పర్సన్లు అనుముల రాంచందర్, సంతోష్ రాజ్, రాంచందర్ రావ్, హిమ బిందు, సీఆర్పీ యాదగిరి, పటాన్ చెరు, రామచంద్రాపురం, జిన్నారం, గుమ్మడిదల, అమీన్ పూర్, చౌటకూర్ మండలాల ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు. పాఠశాలలో 32 ట్యాబ్ ల ద్వారా జరుగుతున్న డిజిటల్ బోధన, మధ్యాహ్న భోజనం నిర్వహణ, ఆకర్షణీయమైన తరగతి గదులు, గ్రంథాలయ నిర్వహణను చూసి జిల్లా విద్యాధికారి రుద్రారం పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.



## బాలికల ప్రాథమిక పాఠశాలలో
# స్వయం పరిపాలన దినోత్సవం



**పెద్ద శంకరం పేట, మార్చి 6, (సిరి న్యూస్):** పట్టణం లోని బాలికల ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీ ఈ ఓ గా గగన, ఎం ఈ ఓ గా కాణి పత్ర, ప్రధానోపాధ్యాయులు గా సెల్విక, ఉపాధ్యాయులగా వైష్ణవి, శివ లీల, శ్రీజ, ప్రత్యూష, దుర్గ ప్రియ, భవాని, లక్ష్మి, గంగమ్మ, గౌరమ్మ, సుమలత, సంతోషి, శ్రావణి, సాదియ, రుకయ్య, కీర్తన, గంగమణి, దేవి, జ్యోతి, రేణుక, కల్పన, కృష్ణవేణి, మహేశ్వరీ, పూజ, మానస, శృతి, నిఖిత, అవంతిక తదితరులు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వడ్ల జయ లక్ష్మీ, ఉపాధ్యాయురాలు శ్రీవాణి, స్వప్న, రామ కృష్ణ గౌడ్, లు ఈ కార్య క్రమాన్ని పర్యవేక్షించారు.


# ప్రాథమిక స్థాయిలో బలమైన బాట



**మునిపల్లి, మార్చి 6 (సిరి న్యూస్):** ప్రాథమిక పాఠశాల స్థాయిలో కనీస సామర్థ్యాల పెరుగుదలకు కృషి చేయాలని ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా నోడల్ అధికారి సురేష్, మానిటరింగ్ బృందం సభ్యులు వల్లబ్ జోషి పేర్కొన్నారు. మండల కేంద్రమైన మునిపల్లి లోని ప్రాథమిక పాఠశాలను వారు శుక్రవారం నాడు సందర్శించి పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులు, విద్యార్థుల కనీస సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధనా పనితీరును పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమౌళి, మధురిమ, బుష్రా తదితరులు పాల్గొన్నారు..

## కమ్యూనిటీ భవనానికి
# నిధులు మంజూరు చేయండి

- వీరహనుమాన్ కాలనీ సొసైటీ ఆధ్వర్యంలో ఎంపీ కి వినతిపత్రం
- సానుకూలంగా స్పందించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్ మార్చి06(సిరిన్యూస్)** మెదక్ మున్సిపాలిటీ 9వ వార్డులోని వీరహనుమాన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రజల చిరకాల కోరిక కమ్యూనిటీ భవనం అని సొసైటీ సభ్యులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. అందుకు గాను ఎంపీ సానుకూలంగా స్పందించి వీరహనుమాన్ డెవలప్మెంట్ తో పాటు కమ్యూనిటీ భావనానికి త్వరలో నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. మెదక్ అభివృద్ధికి ఎంపీ నిధులతో మరింత అభివృద్ధి చేసుకుందా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మంగ లక్ష్మి నారాయణ గౌడ్, కార్యదర్శి మున్నూరు పోచయ్య, కోశాధికారి బజ్జురి బిక్షపతి, ఉపాధ్యక్షులు మడూరి యాదగిరి గౌడ్, సలహాదారులు మాచర్ల బిక్షపతి కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోమారంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో
# సిసి రోడ్లు పనులు ప్రారంభం

▪ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి
మండల కాంగ్రెస్ నాయకులు



**శివంపేట్ మార్చ్ 6 ( సిరి న్యూస్ )** శివంపేట మండల కేంద్రంలోని గోమారం గ్రామంలో 30 లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్డు పనులు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. గోమారం గ్రామంలోని మొదటివాడు మరియు మిగతా వార్డులలో సీసీ రోడ్డు పనులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ కార్యకర్తల ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, మరియు తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, శివంపేట పిఎసిఎస్ మాజీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, శివంపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులునవీన్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యం, ప్రభాకర్ రెడ్డి, వెంకటేశం సీతారాంరెడ్డి, సుధీర్ రెడ్డి మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు సిసి రోడ్డు పనులు ప్రారంభంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్



**మెదక్ మార్చి06(సిరిన్యూస్)** మెదక్ పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ అవారి రాజశేఖర్ బిఆర్ఎస్ పార్టీ నుండి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల కౌన్సిలర్లు, నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు సానుకూలంగా ఉన్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల బతుకులు మారుతాయన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం వల్ల ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో మెదక్ పట్టణాన్ని అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్



- **లాంఛనంగా ప్రారంభించిన మహీంద్రా సీనియర్ జీఎం అనిల్ కుమార్**

**పటాన్ చెరు, మార్చి 6, (సిరి న్యూస్) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లో రోబోటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాబొరేటరీని జహీరాబాద్ లోని మహీంద్రా & మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్లాంటు అధిపతి, సీనియర్ జనరల్ మేనేజర్ (తయారీ) అనిల్ కుమార్ మహేంద్రకర్ శుక్రవారం ప్రారంభించారు. స్మార్ట్ మాన్యు ఫ్యాక్చరింగ్ ల్యాబ్ భావనను మహేంద్రకర్ ప్రశంసించడమే గాక, పారిశ్రామిక అనువర్త నాలతో విద్యాభ్యాసాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నిపుణుల ఉపన్యాసాలు, ఆచరణాత్మక శిక్షణను అందించడానికి మహీంద్రా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను కూడా ఇక్కడకు పంపుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తమ పారిశ్రామిక ఉత్పత్తులను స్వయంగా పరిశీలించి, ఉత్పత్తి సంస్థను సందర్శించిన అనుభూతిని సొంతం చేసుకోవడానికి గీతం విద్యార్థులు తమ కర్మాగారాన్ని సందర్శించాలని ఆయన ఆహ్వానించారు. గీతంతో అంకురించిన అనుబంధాన్ని మహేంద్రకర్ గుర్తుచేసుకుంటూ, తమ ప్లాంట్ లో ఫ్యాకల్టీ ఇంటర్న్ షిప్ కోసం గీతం అధికారులు తమను సంప్రదించినప్పుడు, తొలుత ఒకింత విస్మయానికి గురయ్యామని చెప్పారు. రెండు బ్యాచులు గా గీతం అధ్యాపకులు తమ వద్ద శిక్షణ పొందారని, వారికి తమ పరిశ్రమపై లోతైన అవగాహన ఏర్పడడంతో పాటు, మెరుగైన విద్యా దృక్పథాలు వచ్చాయన్నారు. ఇది తమకు కూడా ఉప కరిస్తుందన్న విశ్వాసం వెలిబుచ్చారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, కోర్ ఇంజనీరింగ్ మాజీ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సమక్షంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. అంతర్ విభాగ అధ్యయనం, ఆవిష్కరణ, పరిశోధనల కోసం ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు విద్యార్థులను ప్రోత్సహించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం స్థాపించిన ఈ ప్రయోగశాల, రోబోటిక్ వ్యవస్థల రూపకల్పన, ప్రోగ్రామింగ్, నిర్వహణలో విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా రోబోటిక్స్, ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, స్మార్ట్ తయారీలో ఆచరణాత్మక అభ్యాసం, పరిశోధనలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. శ్రీనివాస్, రోబోటిక్స్-ఏఐ లాబొరేటరీ ప్రొఫెసర్ ఇన్ ఛార్జి డాక్టర్ ఎ.కిరణ్ కుమార్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సంయుక్తంగా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సాంకేతిక ఆధారిత విద్య, పరిశ్రమ సంబంధిత నైపుణ్య అభివృద్ధికి గీతం యొక్క నిబద్ధతలో ఈ కొత్త సౌకర్యం మరో ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- **కాట్రియాల గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా వెల్లడి**



**రామాయంపేట, మార్చి 6 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తామని కాట్రియాల సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా అన్నారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలో ప్రధాన వీధులకు ఇరువైపులా చెత్తాచెదారం తొలగించి, చెట్ల పొదలను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాబు నాయక్, గ్రామపంచాయతీ సెక్రటరీ ధనలక్ష్మి వాడు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రజా పాలన
# పరిసరాల పరిశుభ్రత



**కొల్చారం, మార్చి 6, (సిరి న్యూస్)** కొల్చారం గ్రామంలో శుక్రవారం నుండి ప్రజా పాలన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత మంచి నీటి సౌకర్యం దోమల నివారణ వీధి దీపాల గురించి ప్రత్యేక శ్రద్ధ మురుగునీటి నివారణ గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామంలోని వాడవాడల్లో తిరిగి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామం సర్పంచ్ దేవన్నగారి శేఖర్ సెక్రటరీ పోచయ్య గ్రామ ఉప సర్పంచ్ కోరంపల్లి రాణి గోపి వార్డు సభ్యులు వనమాల శ్రీధర్ కృష్ణ అంజనిపుత్ర నేరెళ్ల సత్యనారాయణ చింతల కృష్ణ శేకులు గడ్డం యాదగిరి బాలరాజు కొల్చారం గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తపస్ కు సంపూర్ణ మద్దతు



**పాపన్నపేట, మార్చ్ 6 (సిరి న్యూస్):** డీఎస్సీ-2003 లో నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం మార్చి 7 తలపెట్టిన మహా ధర్నాకు తపస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తపస్ నాయకులు మంగ నర్సింలు, మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తులసిరాం, సీనియర్ నాయ కులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, డీఎస్సీ-2003 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాల కారణంగా దీర్ఘకాలం పా టు నియామకాలకు దూరమై అనంతరం విధుల్లో చేరినప్పటికీ, వారికి పాత పెన్షన్ విధానం వర్తించకుండా చేయడం అన్యాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం. 57 ప్రకారం మరియు ఈ అంశంపై గౌర వ హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో DSC-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. న్యాయమైన హక్కు సాధన కోసం ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నా లో ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....

## జిల్లా మెడికల్ బోర్డులో
# జాప్యాన్ని నివారించాలి


- **కలెక్టర్ కు విజ్ఞప్తి చేసిన టిపిటిఎఫ్**




**మెదక్ ప్రతినిధి, మార్చి06(సిరి న్యూస్)** జిల్లా మెడికల్ బోర్డులో జాప్యాన్ని నివారించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టిపిటిఎఫ్)నేతలు శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి,పి. వెంకట్రామి రెడ్డి లు మాట్లాడుతూ జిల్లా మెడికల్ బోర్డు లో మెడికల్ బిల్లుల మంజూరిలో జాప్యంతో ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మెడికల్ బోర్డును పునర్వ్యవస్థీకరించి ఇకపై జాప్యం లేకుండా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టర్ ను సత్కరించారు. టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు సంగ య్య, హీరాలాల్, రాజేంద్ర ప్రసాద్,జిల్లా నాయకులు నజీరుద్దీన్, అల్వాల రమేష్ , సంగీత జిల్లా కమిటీ సభ్యులు నసీరుద్దీన్ భాగ్యలక్ష్మి ఉమా మహేశ్వర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పై కేసు నమోదు




**తూప్రాన్ మార్చ్ 8 సిరి న్యూస్**



తూప్రాన్ మండలంలోని నాగులపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను శుక్రవారం రోజు ఉదయం నమ్మదగిన సమాచారంతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసిన తూప్రాన్ ఎస్ఐ గంగరాజు అనుమతులు లేకుండా ఇసుక మట్టి రవాణా చేయడం చట్టరీత్యా నేరమని ఎవరికైనా ఇంటి నిర్మాణాలకు అవసరముంటే సంబంధిత శాఖల నుండి అనుమతులు తీసుకున్న తర్వాతే తరలించాలని లేదంటే చట్టపరమైన చర్యలు కేసులు నమోదు చేస్తామని తెలిపిన తూప్రాన్ ఎస్ఐ గంగరాజు

# ప్రజల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్, బీఆర్ఎస్





**నార్సింగి, మార్చి 6 (సిరి న్యూస్) :** నిజామాబాద్ వెళ్లే క్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ నార్సింగి మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ రానున్న రోజులలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి పోయిందని, బీఆర్ఎస్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. కార్యకర్తలు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్న విషయాన్ని ప్రజలలో కి తీసుకు వెళ్లి, 2028లో తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకుని కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు యెన్నం లింగారెడ్డి, నార్సింగి మండల అధ్యక్షుడు శిర్న చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు మైలారం నర్సింలు, మాజీ వార్డు సభ్యుడు దాయం నరేష్, మన్నే యాదగిరి, అంబటి శ్రీనివాస్, నరేష్ నాయక్, సాయి కుమార్, వినోద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన–ప్రగతి నివేదిక కార్యక్రమం ప్రారంభం



**రామాయంపేట, మార్చి 6 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజా పాలన ప్రతిజ్ఞ చేశారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు. స్వచ్ఛమైన మున్సిపాలిటీ నిర్మాణానికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రఘువరన్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోచమ్మల నవనీత గణేష్ కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, బైరం స్వప్న, రవి నాయక్, దేవుని రంజిత్, మద్దెల మాధవి రమేష్, కోక్కు ప్రవీణ్, డాకి శ్యామలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నియంత్రణ చేయాలి




- **మొదటి రోజు పరిశుభ్రత కార్యక్రమం**
- **మున్సిపాలిటి పరిశుభ్రత అందరి బాధ్యత**
- **మున్సిపల్ చైర్మన్ లక్ష్మి రాజు యాదవ్**

**నర్సాపూర్ మార్చ్ 6 (సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శుక్రవారం పురపాలక సంఘం పరిధిలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులు ప్రజలు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. వివిధ వార్డులలో చెత్తను శుభ్రం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు మున్సిపల్ చైర్ పర్సన్ మచునూరి లక్ష్మీ రాజు యాదవ్ మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణాన్ని పరిశుభ్రంగా అందరం ఉంచాలని ప్లాస్టిక్ నియంత్రణ చేయాలని అన్నారు 99 రోజుల కార్యచరణను రోజువారి లక్ష్యాలు, కార్యకలాపాల వ సమర్థవంతంగా నిర్వహిస్తామని దీనిలో అధికారులు అందరు భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మినీకే నరసమ్మ అంతారం సుధీర్ గౌడ్ , అఫ్రీన్ , దుర్గప్ప సరళ తాహసిల్దార్ శ్రీనివాస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి , మున్సిపల్ సిబ్బంది మెప్మా సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# కొడుకుల మృతితో మానసిక ఆవేదన

- **ఉరివేసుకుని వృద్ధురాలి మృతి**



**నార్సింగి, మార్చి 6 (సిరి న్యూస్) :** కొడుకుల మరణాల తో మనస్తాపానికి గురైై వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని శంఖాపూర్ అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుక్కమ్మ (80) భర్త సిద్దయ్య కు నలుగురు కొడుకులు, ఒక కూతురు సంతానం. రుక్కమ్మ కుమారులు సత్తయ్య, లక్ష్మయ్య గతంలో విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా, పది రోజుల క్రితం మరో కుమారుడు అనారోగ్యంతో మరణించాడు. దీంతో రుక్కమ్మ తీవ్ర మానసిక ఆవేదనకు గురైై అప్పుడప్పుడు ఆత్మహత్య చేసుకుంటానని కుటుంబ సభ్యులకు చెప్పేదని తెలిపారు. అయితే కుటుంబ సభ్యులు ఆమెకు ధైర్యం చెప్పి సముదాయించే వారని పేర్కొన్నారు. ఈ క్రమంలో మార్చి 4 న ఉదయం వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిన రుక్కమ్మ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. మార్చి 6 న ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో శంఖాపూర్ గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకుని రుక్కమ్మ మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న నార్సింగి ఎస్సై బీమరి సృజన విచారణ నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్వయంపాలన దినోత్సవం




**మెదక్,మార్చి06(సిరి న్యూస్) :** పాపన్నపేట మండల పరిధిలోని నర్సింగరావు పల్లి పాఠశాలలో శుక్రవారం రోజు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈఓ గా అగ్నివేష్ రాజు,ఎంఈఓగా శ్రీమాన్, హెచ్ఎంగా సుమిత్ర,టీచర్లుగా ప్రదీప్,అశ్విని,అక్షిత,సుజాత, సాయిప్రియ, కిరణ్,రాజు, వంశీ,వ్యవహరించగా,కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి,టీచర్లు అజయ్ కుమార్,మౌనిక,పాపన్నపేట టీచర్లు నాగరాజు,అనిల్, సర్పంచ్,ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ మార్చి 6 (సిరి న్యూస్)** రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న సంతోషంగా ఉంది అన్నారు కులమత బేధాలు లేకుండా నర్సాపూర్ నియోజకవర్గంలో అందరూ సంతోషంగా ఉండాలని అన్నారు అనంతరం మత పెద్దలను శాలువాతో సన్మానించి మజీద్ ఇమామ్ ఆపేజె తోఫా అందజేశారు


Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.